క్లుప్తంగా

సంహితలో క్యాంపస్ డ్రైవ్



ఉద్యోగాలకు ఎంపికైన సంహిత విద్యార్థులు

కంబాలచెరువు: తాడితోట జంక్షన్‌లోని సంహిత డిగ్రీ కళాశాలలో గ్రేస్ అకాడమీ ఆధ్వర్యంలో శుక్రవారం క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. దీనికి 213 మంది విద్యార్థులు హాజరు కాగా, 104 మంది ఉద్యోగాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ తోట రామకృష్ణ తెలిపారు. ఇంగ్లిషు ట్రైనర్ పోస్టులకు రూ.2.8 నుంచి 3.6 లక్షల వార్షిక వేతనం అందిస్తారన్నారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ టీఎస్ఎన్ మూర్తి, కళాశాల ఏవో బాలకృష్ణ పాల్గొన్నారు.

కరాటేలో ప్రతిభ

ప్రకాశం నగర్: ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఇంటర్ కొలాజియేట్ టోర్నమెంట్ టీమ్ సెలక్షన్ ట్రైల్స్‌లో కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని పి.శ్రీవిద్య స్వాతి లక్ష్మీదేవి జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికైంది. ఈ విషయాన్ని కళాశాల పీడీ వై.సుధారాణి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఆమెను ప్రిన్సిపాల్ పి.రాఘవకుమారి అభినందించారు.

ఉపాధ్యాయ సమస్యలపై వినతి

కంబాలచెరువు: మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని యూటీఎఫ్ నగరశాఖ కోరింది. ఈ మేరకు డీఈవో ఎస్.అబ్రహానికి శుక్రవారం వినతిపత్రం అందించింది. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.జయకర్, ప్రధాన కార్యదర్శి ఏ.షరీఫ్, జిల్లా కార్యదర్శి ఎన్.రవిబాబు, కె.రమేష్ బాబు నగర శాఖ ప్రధాన కార్యదర్శి జేవీవీ సుబ్బారావు, ప్రకాశరావు, కె.భూపతిరెడ్డి, కె.నాగభూషణం పాల్గొన్నారు.

ఏపీజేఏసీ మహిళా వింగ్ జిల్లా కమిటీ ఎన్నిక



కార్యవర్గంతో రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మి, ఏపీజేఏసీ అమరావతి నాయకులు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): ఏపీజేఏసీ అమరావతి మహిళా వింగ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక రాష్ట్ర మహిళా వింగ్ చైర్మన్ పి.లక్ష్మి అధ్యక్షతన శుక్రవారం స్థానిక రెవెన్యూ భవనంలో నిర్వహించారు. కమిటీ అధ్యక్షురాలిగా మారిశెట్టి నాగలక్ష్మి వందన (డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ), అసోసియేట్ చైర్‌పర్సన్‌గా బి.రాజేశ్వరి (ఏపీఎస్ఆర్టీసీ), జనరల్ సెక్రటరీగా వై.ధనలక్ష్మి (జిల్లా సహకారశాఖ), కోశాధికారిగా ఎస్.దీప్తి(ఏఈఈ, పంచాయతీరాజ్), కో చైర్‌పర్సన్లుగా టి.కృష్ణవేణి (జిల్లా సహకారశాఖ), జి.ప్రమీల రాణి(ఆర్.యర్రంపాలెం హైస్కూల్ హెచ్ఎం), జి.ఇందిరా ప్రియదర్శి ని(జి.యర్రంపాలెం హైస్కూల్ హెచ్ఎం), సెక్రటరీలుగా కె.మంగాదేవి (గాడాల హైస్కూలు క్రాఫ్ట్‌టీచర్), బొమ్మిడి కృష్ణకుమారి(రెవెన్యూ, కలెక్టరేట్)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.

కూరాడ సత్యాదేవి కన్నుమూత



సీటీఆర్ఐ: రాజమహేంద్రవరానికి చెందిన ప్రఖ్యాత కర్ణాటక సంగీత విద్వాంసురాలు కూరాడ సత్యాదేవి (89) శుక్రవారం హైదరాబాద్‌లో మృతి చెందారు. ఆమె ఆల్ ఇండియా రేడియో హైదరాబాద్ ఎ గ్రేడ్ కళాకారిణి, మంగళంపల్లి బాలమురళీకృష్ణ సమకాలికురాలు. హైదరాబాద్‌లోని పీవీరెడ్డి వృద్ధాశ్రమంలో ఐదేళ్లుగా ఉంటున్నారు. గత నెల రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈమె భర్త జగన్నాథరావు 2018లో మరణించారు. వీరికి సంతానం లేరు.

శిక్షణ కార్యక్రమం

కంబాలచెరువు: స్థానిక శ్రీలత ఆసుపత్రిలో అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో మూడురోజులుగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కోర్సు పూర్తి చేసిన వారికి ఆసుపత్రి ఆవరణలో శుక్రవారం ప్రాంతీయ అగ్నిమాపకశాఖాధికారి ఈ.స్వామి, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి మార్టిన్ లూథర్‌కింగ్ ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ అనసూరి శ్రీనివాసరావు, డాక్టర్ అనసూరి పద్మలత పాల్గొన్నారు.

గోదావరిలో వ్యక్తి మృతదేహం

కంబాలచెరువు: గోదావరిలో పుష్కరఘాట్ వద్ద శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి (50) మృతదేహం లభించింది. ఒకటో నంబర్ పోల్ వద్దకు నీటిలో తేలియాడుతూ వచ్చింది. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మూడో పట్టణ పోలీసులు ఆ మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు.

క్రీడా సంబరం.. స్ఫూర్తిదాయకం

- 15 నుంచి ఆడుదాం ఆంధ్ర పోటీలు
- క్రీడాకారుల పేర్ల నమోదు ప్రారంభం



కబడ్డీ ఆడుతున్న బాలికలు (ఫైల్)

ప్రకాశం నగర్: యువతలో క్రీడాస్ఫూర్తిని పెంచేందుకు ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో ఆటల పోటీలు నిర్వహించనుంది. ఇప్పటికే ఈ పోటీలకు సంబంధించి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ గత నెల 27 నుంచి ప్రారంభమైంది. 15 ఏళ్లు నిండిన వారందరూ వీటిలో పాల్గొనవచ్చని అధికారులు చెబుతున్నారు. అయితే వలంటీర్లు, సచివాలయ సిబ్బంది మాత్రం అనర్హులు. కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, వాలీబాల్, క్రికెట్ విభాగాల్లో పోటీలు జరుగుతాయి. గ్రామ, వార్డు స్థాయిలో ఈనెల 15 నుంచి 20 వరకూ, మండలం, మున్సిపల్ స్థాయిలో 21 నుంచి జనవరి 4 వరకూ, నియోజకవర్గ స్థాయిలో 5 నుంచి 10 వరకూ, జిల్లా స్థాయిలో 11 నుంచి 21 వరకూ పోటీలు నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ కె.మాధవీలత ఆదేశాలు జారీ చేశారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన వారు జనవరి 22 నుంచి 26 వరకూ జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు.

13 వరకూ పేర్ల నమోదుకు అవకాశం

కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, వాలీబాల్, క్రికెట్ తదితర ఐదు క్రీడాంశాలలో పోటీలు నిర్వహించనున్నారు. ఒక వ్యక్తి ఏదైనా రెండు క్రీడా పోటీలలో మాత్రమే పేర్లు నమోదు చేసుకునే అవకాశం ఉంది. ప్రతి ఆటకూ రెండు జట్లను ఎంపిక చేస్తారు. ఆసక్తి కల క్రీడాకారులు తమ పేర్లను ఆయా వార్డు, సచివాలయాల పరిధిలో ఈ నెల 13 లోపు నమోదు చేసుకోవాలి. ఇప్పటికే ఆయా సచివాలయాల పరిధిలో పేర్ల నమోదును సచివాలయ కార్యదర్శులు, వలంటీర్లు నిర్వహిస్తున్నారు.

అత్యంత ప్రతిష్టాత్మకంగా పోటీలు

రాష్ట్ర ప్రాధికార సంస్థ (శాప్) అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే ఈ క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు ఇప్పటికే ఆయా గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసింది. వీరితో పాటు జిల్లా క్రీడా ముఖ్య శిక్షకులు, పీఈటీలు, పీడీల తోడ్పాటుతో ఈ పోటీలను ఉత్సాహంగా నిర్వహించేందుకు చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, వాలీబాల్, క్రికెట్ వంటి ఆటల నిర్వహణకు మైదానాలను ఎంపిక చేశారు. అక్కడ క్రీడాకారులకు, వీక్షకులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి



15 ఏళ్లు నిండి, క్రీడలపై ఆసక్తి ఉన్నవారు ఈ పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంది. కలెక్టర్, ఉన్నతాధికారుల ఆదేశాలతో వలంటీర్లు, సచివాలయ సిబ్బంది సహకారంతో ఈ పోటీలను సమర్థంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆయా క్రీడాలకు సంబంధించిన క్రీడా సామగ్రిని కూడా క్రీడాకారులకు అందజేస్తాం. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి.

– డీవీవీ శేషగిరి, జిల్లా ముఖ్య క్రీడా శిక్షకుడు

నేడు, రేపు ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ దినేష్ కుమార్

రాజమహేంద్రవరం సిటీ: నగరంలోని 232 పోలింగ్ కేంద్రాలలో శని, ఆదివారాల్లో ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్టు కార్పొరేషన్ కమిషనర్ కె.దినేష్ కుమార్ తెలిపారు. ప్రజలు తమ పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకూ మార్పులు, చేర్పులు చేసుకోవచ్చునన్నారు. ఈ మేరకు శుక్రవారం బీఎల్ఓలు, అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు, ఏఈఆర్ఓలతో నగర పాలక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ 18 నుంచి 19 ఏళ్ల వయసున్న వారందరూ ఓటు నమోదుకు దృష్టి సారించాలన్నారు. ఈ రెండు రోజులూ కియోస్కులు తెరవబడవని, అవసరమైన వారు పోలింగ్ బూత్‌ల వద్దకు వెళ్లాలన్నారు. ఏఈఆర్ఓలు, సూపర్ వైజర్లు తమ పరిధిలోని బీఎల్ఓలను వారి పోలింగ్ బూత్‌లో ఉండేలా చూసుకోవాలన్నారు. సమావేశంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనరు పీఎం సత్యవేణి, డిప్యూటీ కమిషనర్ జి.సాంబశివరావు, హెల్త్ అధికారి డాక్టర్ వి.వినూత్న, తహసీల్దార్ సుస్వాగతం పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ఆర్థిక అభ్యున్నతి



వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు

రాజమహేంద్రవరం సిటీ: జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రంలోని ప్రజలు ఆర్థిక అభ్యున్నతి సాధిస్తున్నారని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. శుక్రవారం నగరంలో నాలుగు సచివాలయాల పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 29వ డివిజన్ 34వ సచివాలయం, 42వ డివిజన్ 79వ సచివాలయం, 9వ డివిజన్ 19వ సచివాలయం, 48 సచివాలయాల పరిధిలో లబ్ధిదారులకు సుమారు రూ.50.40 కోట్ల మేర లబ్ధి చేకూరిందన్నారు. కార్యక్రమాల్లో క్లస్టర్ అధ్యక్షులు పోలు విజయలక్ష్మి, మజ్జి అప్పారావు, అజ్జరపు వాసు, పెంకే సురేష్, పార్టీ నాయకులు కొత్త విజయ రాజ్యలక్ష్మి, మానే సూర్యచంద్రరావు, కాటం రజనీకాంత్, డివిజన్ ఇన్‌చార్జులు స్వరూప్, నామన వాసు, దాసి వెంకట్రావు, కంచుమర్తి చంటి పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం



శాటిలైట్‌సిటీలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ



సంహిత కళాశాల ఆధ్వర్యంలో ఎయిడ్స్‌డే ర్యాలీలో పాల్గొన్న జక్కంపూడి విజయలక్ష్మి



కడియం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అవగాహన ర్యాలీ

రాజమహేంద్రవరం రూరల్: ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ది ఏపీ స్టేట్ బేసిక్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం రాజమండ్రి రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో శాటిలైట్‌సిటీలో ర్యాలీ నిర్వహించారు. సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు లంక సత్యనారాయణ మాట్లాడుతూ ఎయిడ్స్‌ను ద్వేషించండి, బాధితులను ఆదరించండి అనే నినాదంతో ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కన్నాబత్తుల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు పక్కుర్తి సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు ఎంవీవీ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి దబ్బాడ రాంబాబు, రాజమండ్రి రూరల్ మండలం అధ్యక్షుడు ఎస్‌కే సిద్ధూ, ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు, కోశాధికారి ఆర్.ఈశ్వర్ ప్రభు పాల్గొన్నారు.

అవగాహనతోనే హెచ్ఐవీ నివారణ

కడియం: ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవడం ద్వారా హెచ్ఐవీ నివారణ సాధ్యమవుతుందని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టీవీ శ్రీధర్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా శాఖ, కడియం సీహెచ్‌సీల సంయుక్త ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. స్థానిక హైస్కూల్లో వైద్య సిబ్బంది, విద్యార్థులతో కలిసి మానవహారంగా ఏర్పడ్డారు. కడియం ఆసుపత్రి వద్ద జరిగిన కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ 2025 నాటికి హెచ్ఐవీ ఇన్ఫెక్షన్స్, ఎయిడ్స్ మరణాలు తగ్గుతాయని అంచనా ఉందన్నారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు, జిల్లా అధ్యక్షుడు బళ్లా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పి.దేవానందం, డాక్టర్లు మాధురి, మోహనవంశీ, శిరీష, సందీప్, హైస్కూల్ హెచ్ఎం టి.సత్యనారాయణ పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో..

కంబాలచెరువు: ఎస్‌కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణ దినోత్సవం జరిగింది. హెచ్ఎం ఎంవీఎం.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జూనియర్ రెడ్ క్రాస్ నోడల్ అధికారి బేబీ విజయకుమారి ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. 25 మంది బాధితులకు పౌష్టికాహారం అందజేశారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్ క్రాస్ వలంటీర్ల ఆధ్వర్యంలో ఎయిడ్స్ డే నిర్వహించారు. ఆదిత్య డిగ్రీ కళాశాల వద్ద విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ.గంగిరెడ్డి, ప్రభుత్వాసుపత్రి వైద్యులు ఎంవీఆర్ మూర్తి జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ అటానమస్ కళాశాల, డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ యూనిట్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యూత్ ఫెస్ట్ పోటీలు నిర్వహించారు. విజేతలకు కలెక్టర్ కె.మాధవీలత చేతుల మీదుగా నగదు బహుమతి అందజేస్తామని ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామచంద్రయ్య తెలిపారు. కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాఘవ కుమారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తాడితోట జంక్షన్‌లోని సంహిత డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి హాజరయ్యారు. డాక్టర్ లంక సత్యనారాయణ, ప్రిన్సిపాల్ తోట రామకృష్ణ పాల్గొన్నారు.

నేడు 126 మంది కళాకారులతో నృత్యోత్సవం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న జక్కంపూడి విజయలక్ష్మి తదితరులు

- రేపు సప్పా పురస్కారాల ప్రదానం, కోటి దీపోత్సవం
- పోస్టర్ ఆవిష్కరించిన జక్కంపూడి విజయలక్ష్మి

సీటీఆర్ఐ: గోదావరి తీరం వెంబడి ఉన్న 20 ఘాట్లలో కోటి దీపోత్సవం (కోటి దీపాల పండగ) వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి అన్నారు. కోటి దీపోత్సవం, నటరాజ నృత్య నికేతన్ 40వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల వివరాలను శుక్రవారం సంహిత కన్వెన్షన్ హాల్లో విలేకరులకు తెలియజేశారు. ఆ కార్యక్రమాల పోస్టర్లను ఆవిష్కరించారు. జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ 40 ఏళ్ల ప్రయాణంలో సప్పా దుర్గాప్రసాద్ ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దారన్నారు. సంహిత కన్వెన్షన్ హాల్లో శని, ఆదివారాల్లో నటరాజ నృత్యనికేతన్ 40 వసంతాల విజయ విహారోత్సవం నిర్వహిస్తామన్నారు. వివిధ రంగాలలో ప్రముఖులకు సప్పాఎక్సెలెన్స్ 2023 పురస్కారాలు ప్రదానం చేస్తామన్నారు. శనివారం ఉదయం 7:30నుంచి సాయంత్రం 7:30 గంటల వరకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం కోసం 126 మంది కళాకారిణులతో నృత్యోత్సవం జరుగుతుందన్నారు. ఆదివారం ఉదయం 9:30 గంటలకు రాజమహేంద్రవరం ప్రముఖులకు సప్పా ఎక్సలెన్స్ 2023 పురస్కారాల ప్రదానం చేస్తామన్నారు.

కోటి దీపోత్సవం

విజయలక్ష్మి మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం దీపోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నామని, 6:45 గంటలకు రాజమహేంద్రవరంలోని 20 ఘాట్లలో కోటి దీపాల పండగను జక్కంపూడి రామ్మోహనరావు ఫౌండేషన్, జ్ఞానసరస్వతీ పీఠం, గౌతమీఘాట్ ఆధ్యాత్మిక సంస్థల సమైక్య ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సప్పా దుర్గాప్రసాద్, నందెపు శ్రీనివాస్, తోట సుబ్బారావు, కాలభైరవ స్వామి, సంజీవరావు పాల్గొన్నారు.

క్రిస్మస్ కాంతులు



బొమ్మూరు వెంకటగిరి కొండపై ఏర్పాటు చేసిన క్రిస్మస్ స్టార్లు

రాజమహేంద్రవరం రూరల్: డిసెంబర్ ప్రారంభమైందంటే క్రిస్మస్ వేడుకలు మొదలవుతాయి. వీధుల్లో క్రిస్మస్ స్టార్లు కనువిందు చేస్తాయి. బొమ్మూరు వెంకటగిరికొండ మొదటవీధిలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారీ క్రిస్మస్ స్టార్‌తో పాటు వీధి నిండా స్టార్లను అలంకరించారు. శుక్రవారం రాత్రి యువజన సంఘ సభ్యులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

చందన అన్నదాన సేవకు ఏడాది పూర్తి



కడియపులంకలో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న నాయకులు గోపాలం, ఊటుకూరి శైలజ

కడియం: వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్, ఏపీ స్టేట్ గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ తమ చందన చేయూత ట్రస్టు ద్వారా అన్నదాన కార్యక్రమం చేపట్టి డిసెంబర్ ఒకటికి ఏడాది పూర్తయ్యింది. రూరల్ నియోజకవర్గం పరిధిలో ఎక్కడ ఏ కార్యక్రమం జరిగినా అక్కడి వచ్చే ప్రజలకు విస్తృతంగా అన్నదానం నిర్వహిస్తున్న విషయం విదితమే. అందులో భాగంగా శుక్రవారం కడియపులంక పూలమార్కెట్ వద్ద 150 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఈలి గోపాలం, పార్టీ నాయకులు ఊటుకూరి శైలజ, బోడపాటి సత్తిబాబు, ఆరేటి వెంకట్రావు, మండెల బంగారయ్య, చీకట్ల మాచరయ్య, సలాది ప్రసాద్, ఆకుల ఆదిత్య, బి.సందీప్, ఈలి కిట్టయ్య పాల్గొన్నారు. కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమం వద్దే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పంపిణీ వద్దకు వచ్చే లబ్ధిదారులకు చందన ట్రస్టు ద్వారా అన్నదానం చేస్తున్నారు.

నాలుగో తరగతి ఉద్యోగుల నూతన కార్యవర్గం



నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న దృశ్యం

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): ఆల్ ఆంధ్రప్రదేశ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాజమహేంద్రవరం తాలుకా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం స్థానిక రెవెన్యూ భవనంలో జరిగింది. దీనికి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఆల్‌క్లాస్ 4 ఉద్యోగుల అడహక్ కమిటీ చైర్మన్ సవరపు చిన పాపారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షుడిగా గుత్తుల తాతారావు (రెవెన్యూ కలెక్టరేట్), ఉపాధ్యక్షులుగా షేక్ బాషా(జిల్లా భూసర్వే డిపార్ట్‌మెంట్), మానుకొండ రాజ్‌కుమార్ (సాంఘిక సంక్షేమశాఖ), కార్యదర్శిగా మటపర్తి వీరసంసాన్ (బీసీ సంక్షేమశాఖ), సహయ కార్యదర్శులుగా షేక్ కాశిం సాహెబ్(సాంకేతి కవిద్యాశాఖ (ఐటీఐ)), దుప్పాడ సత్యనారాయణ (హౌసింగ్), కోశాధికారిగా దాసరి ఉదయ వెంకట సుభాష్ (రెవెన్యూ) ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులను ఏజీజేఏసీ అమరావతి జిల్లా అధ్యక్షుడు ఎం.క్రాంతికుమార్, ప్రధాన కార్యదర్శి ఏఆర్.శివకుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఫణి పేర్రాజు, ఏపీజేఏసీ అమరావతి మహిళావింగ్ చైర్మన్ పి.లక్ష్మి, గెజిటెడ్ హెచ్ఎం అసోసియేషన్ అధ్యక్షుడు కోలా సత్యనారాయణ అభినందించారు.

24న కూచిపూడి కళావైభవం



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న లలితారావు తదితరులు

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): భారత్ ఆర్ట్స్ అకాడమీ, ఏబీసీ ఫౌండేషన్ సంయుక్తం ఆధ్వర్యంలో కూచిపూడి కళావైభవం పేరుతో 7,209 మంది కళాకారులతో ఈనెల 24న హైదరాబాద్‌లో భారీ నృత్య ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు భారత్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షురాలు లయన్ లలితారావు తెలిపారు. స్థానిక సరస్వతీ ఘాట్‌లో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మన కళలను నేటి తరానికి పరిచయం చేసే ప్రక్రియలో భాగంగా పదేళ్లుగా దేశవ్యాప్తంగా విస్తతంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కూచిపూడి కళావైభవం పేరిట గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదు కోసం 7,209 మంది కళాకారులతో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో మహాబృందనాట్య కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో జ్ఞాన సరస్వతీ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తోట సుబ్బారావు, నాట్యాచార్య పసుమర్తి శ్రీనివాస శర్మ, భాగవతుల మోహనరావు, గాయత్రీ పట్నాయక్, వసుధ మాగంటి పాల్గొన్నారు.

మద్యం విక్రేత అరెస్టు

రాజమహేంద్రవరం రూరల్: రాజమహేంద్రవరం తాడితోట ప్రాంతంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న పాలేటి సతీష్‌ను అరెస్టు చేసినట్లు ఎస్ఈబీ నార్త్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పీపీ రమణ తెలిపారు. అతడి నుంచి 180 ఎంఎల్ 10 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

చురుకుగా పింఛన్ల పంపిణీ



వీరభద్రరావుకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ కృష్ణవేణి

రాజమహేంద్రవరం రూరల్: నియోజకవర్గంలో వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ ఉత్సాహంగా జరుగుతోంది. శుక్రవారం వేకువజామునే వలంటీర్లు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు అందజేశారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారి వద్దకు వెళ్లి పంపిణీ చేశారు.



ప్రభుత్వాస్పత్రిలో సాంబయ్యకు పింఛన్ అందిస్తున్న వలంటీర్ పార్వతి

సినిమాలు



శ్యామల	: యానిమల్
సూర్యమినీ	: పల్లెగూటికి పండగొచ్చింది
సూర్యప్యాలెస్	: కాలింగ్ సహస్ర
స్వామి	: మంగళవారం
శివజ్యోతి	: కోటబొమ్మాళి పీఎస్
అనుశ్రీ	: కాలింగ్ సహస్ర
రాజా	: యానిమల్
అశోక	: యానిమల్
ఊర్వశి	: ఆదికేశవ
రంభ	: యానిమల్
మేనక	: అధర్వ
అప్సర నామవరం	: యానిమల్
వీఎస్ మహల్ ధవళేశ్వరం	: యానిమల్
మురళీకృష్ణ కడియం	: యానిమల్
వెంకటసూర్య	: యానిమల్